www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
29.07.2024
సంపుటి:2 సంచిక:285

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షా లు పడాలి
- ప్రభుత్వం తరపున పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ ■ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

..మిగతా 2 లో

## ఆగస్టులో 2 లక్షల్లోపు
# రైతు రుణమాఫీ



- జైపాల్‌రెడ్డికి పదవులతో గౌరవం రాలేదు
- ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చింది
- జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ
- ఆగస్టులోపు రుణమాఫీ
- కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు
- నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి
- అండ్ & బీ గెస్ట్‌హౌస్, రోడ్ల కోసం రూ.180 కోట్లు
- ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పనులు స్టార్ట్
- పేద విద్యార్థులకు పౌష్టికాహారం: 'ఈఎం రేవంత్ రెడ్డి

> 2014లో సీఎం అభ్యర్థిగా జైపాల్ రెడ్డిని ప్రకటించి ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జైపాల్‌రెడ్డికి పదవులతో గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని పేర్కొన్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కల్వకుర్తి ప్రజలతో వాదించి గెలవడం కష్టమని, ప్రజా సమస్యల పరిష్కారంలో కల్వకుర్తి ప్రజాప్రతినిధులకు ప్రత్యేకత ఉందని సీఎం రేవంత్ కొనియాడారు. కల్వకుర్తి ప్రజాప్రతినిధుల్లో జైపాల్‌రెడ్డి నేర్పించిన విలువలు కనిపిస్తుంటాయని పేర్కొన్నారు. తల్లిని చంపి బిడ్డను కాపాడారు అని ప్రధాని మోదీ ఆరోపణ చేశారని సీఎం గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక తెలంగాణ ప్రాధాన్యతను జైపాల్‌రెడ్డి వివరించారని రేవంత్ పేర్కొన్నారు.

**ఆగస్టులోపు రుణమాఫీ**

రుణమాఫీ చేసి చూపించాలని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఆగస్టులోపే రుణమాఫీ చేస్తామని, జులై 31లోపే రూ.1.50 లక్షల్లోపు రైతు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షల్లోపు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు కష్టాలు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, పేదలకు ఎవరికీ కష్టాలు రాలేదని, కేసీఆర్ కుటుంబానికి కష్టాలు వచ్చాయని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. అధికారం పోయిందనే బాధ కేసీఆర్‌లో స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించారని పేర్కొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి నిధులు**

కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సభలో చెప్పానని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని, కల్వకుర్తిలో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్, రోడ్ల కోసం రూ.180 కోట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కల్వకుర్తిలో నిరుద్యోగితను పారదోలడానికి స్కిల్ సెంటర్, ఆమన్‌గల్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాడుగల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో బీటీ రోడ్లు వేస్తామని, కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు 4 లైన్ల రహదారి వేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. తాను చదివిన తాండ్ర ఉన్నత పాఠశాలను

..మిగతా 2 లో



# మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ

**- చెప్పులు కుట్టే వ్యక్తికి కుట్టు మెషీన్ సాయం**

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** తనను కలిసి మరుసటి రోజే చెప్పులు కుట్టుకునే వ్యక్తికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సాయం చేశారు. ఆ వ్యక్తికి కుట్టు యంత్రాన్ని పంపించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పరువు నష్టం కేసులో శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్ సుల్తాన్పుర్‌లోని కోర్టుకు హాజరయ్యేందుకు రాహుల్ గాంధీ వెళ్లారు. దారిలో రామ్ చేత్ అనే చెప్పులు కుట్టుకనే వ్యక్తి వద్ద ఆగి ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సహాయం చేస్తామని హామి ఇచ్చి వెళ్లిపోయారు. శనివారమే రామ్కు కుట్టు మెషీన్ పంపించారు. చెప్పుల కుట్టుకునే వ్యక్తిని కలిసిన మరుసటి రోజే వారి కష్టాలను అర్థం చేసుకుని కుట్టు మెషీన్ పంపించారని యూపీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్షు అవస్తీ అన్నారు. ఇప్పుడు ఆ వ్యక్తి పని సులవవుతుందని, మా నాయకుడిని చూసి గర్విస్తున్నా అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# ఎన్టీపీసీ పవర్ తెలంగాణకు అక్కర్లేదా?

- పవర్ పర్చేస్ అగ్రిమెంట్ పై రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం
- ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోవట్లేదు
- ఈ ప్రాజెక్టు వేరే రాష్ట్రాలకు పోతే.. తెలంగాణకు నష్టం
- అధికారులు, సర్కార్ అలసత్వానికి.. ప్రజలెందుకు నష్టపోవాలి?
- ఇప్పటికైనా సీరియస్ గా తీసుకోండి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఎన్టీపీసీ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ తెలంగాణకు అక్కర్లేదా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పవర్ పర్చేస్ అగ్రిమెంట్ పై రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంగా ఉండటంతో ఆయన ఘాటుగా స్పందిచారు. దీనిపై ఎన్నిసార్లు లేఖలు రాసినా తెలంగాణ సర్కారు పట్టించుకోవడంలేదని ఆదివారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. తెలంగాణలో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా.. రాష్ట్రప్రజలకు వీలైనంత ఎక్కువ విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలనుకున్న కేంద్ర ప్రయత్నాలకు.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని విమర్శలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా.. ఉత్పత్తి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా.. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో సూపర్ థర్మల్ పవర్

..మిగతా 2 లో



# అక్టోబర్ 2న సురాజ్ పార్టీ ఆవిర్భావం

- గాంధీ జయంతి రోజున అధికారిక ప్రకటన
- లక్ష మందికిపైగా ఆఫీస్ బేరర్లతో పార్టీ
- ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా జన్ సురాజ్ పార్టీని నెలకొల్పబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన జన సురాజ్ పేరుతో పాదయాత్ర చేపడుతున్న చేపడుతున్న విషయం తెలిసిందే. అదే పేరును పార్టీకి పెట్టబోతున్నట్లుగా ఆదివారం

..మిగతా 2 లో



# కమీషన్లకు కక్కుర్తి పడి, ప్రాజెక్టులు

- కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ పచ్చి అబద్ధాలు ■ గోబెల్స్ రామారావుగా పేరు మార్చుకోవాలి
- కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం ■ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కక్కుర్తి పడి, ప్రాజెక్టులు కట్టారని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేటీఆర్ మళ్లీ అనాలోచితంగా మాట్లాడారని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నాసిరకం ప్రాజెక్టులు కట్టడం వల్లే లోపాలు తలెత్తుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తన పేరును జోసెఫ్ గోబెల్స్ రామారావుగా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రతిసారీ అసత్యపు మాటలతో జనాన్ని నమ్మించాలని చూస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవం ఎంటో ప్రజలందరికి తెలుసన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నీటిపారుదల విషయంలో స్పష్టమైన వైఖరీతో ఉన్నామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాజెక్టుల మరమ్మతులకు నిపుణుల సలహాలతో ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామని తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రతిరోజు సమీక్షలు జరుపుతున్నామని యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని తెలిపారు.

**ఆయకట్టుపై దృష్టి**

రాష్ట్రంలో ఏటా ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కోసం కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 15 రోజులకొకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల శాఖ బడ్జెట్‌పై కొంత స్పష్టత రావటం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల శాఖ రూ.10,820 కోట్ల పనులపై ఖర్చుకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ పనులపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీర్ల అందరితో సమీక్షించామన్నారు. వర్షాకాలం కాబట్టి నీటిపారుదల శాఖకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులపై తీసుకోవాల్సిన జాగ్రతలపై చర్చించామని తెలిపారు.



# శాంతిభద్రతలు గాడితప్పాయి

- హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి
- ప్రాధాన్యాలల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరం
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని ఆరోపించారు. తాను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆందోళన వ్యక్తంచేశారు. హోం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంత వరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదని 'ఎక్స్ వేదికగా హరీశ్ రావు పేర్కొన్నారు. హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్టయినా లేదని అసహనం వ్యక్తంచేశారు.

ప్రజల మానప్రాణాలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరమని అన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో సీఎం, పోలీసులు పూర్తిగా విఫలయ్యారని చెప్పడానికి రోజురోజుకూ పెరుగుతున్న నేరాలే నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని వెంటనే శాంతిభద్రతలను పునరుద్ధరించాలని సూచించారు. గత పదేళ్లలో హైదరాబాద్ సహా తెలంగాణ నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని

..మిగతా 2 లో



# 12 ఏళ్ల నిరీక్షణకు తెర

- భారత్ ఖాతాలో తొలి పతకం
- చరిత్ర సృష్టించిన మనూ బాకర్
- ముర్ము, మోదీ హర్షం

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ ఖాతాలో తొలి పతకం చేరింది. 10మీటర్ల ఎయిర్ పిస్టర్ ఈవెంట్లో మనూ బాకర్ పకతం

..మిగతా 2 లో



# ఆగస్టులో 2 లక్షల్లోపు రైతు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చేస్తామని, రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.100 కోట్లతో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని సీఎం రేవంత్ వెల్లడించారు. హరేరామ హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్, సీఎస్ఆర్ నిధులతో కొడంగల్ పట్టణంలో సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు సీఎం సూచించారు.

హైదరాబాద్ నగర శివారులో అద్భుత నగర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. కాలుష్య రహితం, వంద శాతం కర్బన ఉద్గారాల రహితంగా 'నెట్ జీరో' సిటీ నిర్మాణం చేయనుంది. ఈ నేపథ్యంలోనే కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట వద్ద ఏర్పాటు చేయనున్న నెట్ జీరో సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. నెట్ జీరో సిటీ ప్లాన్ మ్యాప్ను ఆయన పరిశీలించారు. అధికారులు నెట్ జీరో సిటీ వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు

# అక్టోబర్ 2న సురాజ్ పార్టీ ఆవిర్భావం

మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. పట్నాలోని బాపు సభాఘర్‌లో జన్ సురాజ్ పార్టీని ప్రారంభిస్తామని.. లక్ష మందికిపైగా ఆఫీస్ బేరర్లతో పార్టీ ప్రారంభమవుతుందన్నారు. తాను జన్ సురాజ్ పార్టీకి పార్టీ సభ్యులు నాయకులను ఎన్నుకుంటారని ఎన్నికల వ్యూహకర్త తెలిపారు. బిహార్‌కు మంచి ప్రత్యామ్నాయం లేదన్నారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ కోసం బిహార్‌కు చెందిన తర్వాతి తరాల ప్రజలు రాష్ట్రం విడిచి వెళ్లకుండా కృషి చేయాలన్నారు.



భవిష్యత్తు తరాలు మంచి రేపటి కోసం.. మీరంతా కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ప్రకటించారు. పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి ఆగస్టు 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్‌ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేశ్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్నీ ఉంటారని కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ సైతం మనుమరాలు జాగృతి ఠాకూర్ హాజరయ్యారు.

# శాంతిభద్రతలు గాడితప్పాయి

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. ఇవాళ ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్ర ప్రతిష్ఠతో పాటు హైదరాబాద్ పేరు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, ఫలితంగా రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదన్నారు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని హరీశ్ రావు కోరారు.



హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్కు అలవాటుగా మారింది అని హరీశ్ రావు ఆరోపించారు. అధికారంలోకి రాగానే, ఎల్.ఆర్.ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు మాట తప్పిందన్నారు. ఎల్.ఆర్.ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు. నో ఎల్ఆర్ఎస్ నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇపుడు ఎల్ఆర్ఎస్కు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం అన్నారు.



# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తొమ్మిది రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ వర్గాలు తెలిపాయి. హరిబౌ కిషన్ రావు బాగ్డే రాజస్థాన్‌గా గవర్నర్‌గా, జిష్ణు దేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా, ఓమ్ ప్రకాశ్ మాథూర్ సిక్కిం గవర్నర్‌గా, సంతోష్ కుమార్ గంగ్వార్ జార్ఖండ్ గవర్నర్‌గా, రామెన్ దేకా ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా, సీహెచ్ విజయ్ శంకర్ మేఘాలయా గవర్నగా నియమితులైనట్లు సమాచారం. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా, అస్సాం గవర్నర్‌గా ఉన్న గులాబ్ చంద్ కటారియా పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులయ్యారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా నియమితులయ్యారు. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

**తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..**

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఆయన.. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 201823 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షా లు పడాలి
- ప్రభుత్వం తరపున పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



**విశాలభారతి,హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం తరపున పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని కేంద్రమంత్రి బండి సంజయ్, బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు. మరోవైపు అంబర్పేటలోని మహంకాళీ అమ్మవారికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. కోవిడ్ సమయంలో మహమ్మారి నుంచి ప్రజలను రక్షించాలని కోరుకున్నారని, ఆ సమయంలో ప్రజలందరి మీద తల్లి ఆశీస్సులున్నాయని చెప్పారు. గతేడాది వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలని, పాడి పంటలతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగడంలో కుట్ర ఉందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించాలని విలేకర్లు ప్రశ్న అడగ్గా దేవాలయం దగ్గర రాజకీయాలు మాట్లాడటం భావ్యం కాదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది కేటీఆరే కదా అన్న ఆయన, కుట్రలు చేస్తే డ్యాం లోపలికి ఎలా కుంగుతుందని ప్రశ్నించారు. పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రాని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు, మొత్తం తెలంగాణ ప్రజలకు బోనాల పండగ శుభాకాంక్షలను కేంద్రమంత్రి బండి సంజయ్ తెలియజేశారు.







# ఎన్టీపీసీ పవర్ తెలంగాణకు అక్కర్లేదా?

మొదటిపేజీ తరువాయి

ప్లాంట్లను ఏర్పాటుచేసి 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టునకు ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని గుర్తుచేశారు. మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని, రూ.10,598.98 కోట్లతో చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో.. మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను గతేడాది అక్టోబర్ లో, రెండో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఈ ఏడాది మార్చిలో మోడీ జాతికి అంకితం చేశారన్నారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్ లో 85 శాతం విద్యుత్ ను తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టులో మిగిలిన 240 మెగావాట్ల ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా ప్రారంభించుకుని.. రాష్ట్రంలో విద్యుత్ భద్రత కల్పించాలని కేంద్రం భావిస్తోందని ఆయన వివరించారు. ఇందుకు ఎన్టీపీసీతో.. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ ట్రాన్స్‌కో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఆ తర్వాతే ప్లాంట్ల ఏర్పాటుకు, తగినంత బొగ్గు అందుబాటులో ఉంచుకోవడం మొదలైన అంశాలపై ఎన్టీపీసీ పని ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో.. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ II ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యుదుత్పత్తి పెంచాలనేది కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు. పవర్ పర్చేస్ అగ్రిమెంట్ విషయంలో త్వరగా స్పందించి సహకరించాలని.. రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఆయన మండిపడ్డారు. ట్రాన్స్‌కో నుంచి కూడా ఎలాంటి సమాధానం లభించలేదన్నారు. ఇన్నిసార్లు లేఖలు రాసినా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే సింగరేణి తర్మల్ పవర్ ప్లాంట్ II ప్రాజెక్టునుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి లేదన్నట్లుగానే భావించాల్సి వస్తుందని ఎన్టీపీసీ ఇప్పటికే లేఖలో పేర్కొందన్న విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ఆసక్తి లేకుంటే.. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను విక్రయించేందుకు అనుమతి ఉంటుందని ఎన్టీపీసీ లేఖలో పేర్కొందని తెలిపారు. 30 మే 2024 నాడు దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందని, మార్చి 2024లో తెలంగాణలో గరిష్ఠంగా (పీక్ పవర్ డిమాండ్) 15.6 గిగావాట్ల డిమాండ్ ఎదురైందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం.. 2030 నాటికి తెలంగాణలో పీక్ పవర్ డిమాండ్ ఇప్పుడున్న దానికి రెట్టింపు కానుందని ఆయన వివరించారు. అందుకే తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ పై తొలి హక్కు తెలంగాణ ప్రజలదేనని, కేంద్రం అన్నిరకాలుగా సహకరిస్తున్నా.. దీన్ని అందుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమవుతోందనేది మరోసారి నిరూపితమైందని ధ్వజమెత్తారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం.. ఎన్టీపీసీ రాస్తున్న లేఖలపై స్పందించి.. పవర్ పర్చేస్ చేసుకుంటే అంది రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడినట్లు అవుతుందని, అధికారులు, సర్కార్ అలసత్వానికి.. ప్రజలెందుకు నష్టపోవాలని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. దీన్ని తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

2024 ఒలింపిక్స్ లో భారత్ బోణీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో కాంస్య పథకం సాధించిన మను భాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. షూటింగ్ లో మెడల్ సాధించిన తొలి భారత మహిళఅని, ఈ మెడల్ దేశానికి ఎంతో ప్రత్యేకమని కిషన్ రెడ్డి కొనియాడారు.



ఇదిలా ఉండగా ఢిల్లీలో రాజేంద్రనగర్ లోని ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా సికింద్రాబాద్‌కు చెందిన తానియా సోని అనే 25 ఏళ్ల యువతి మృతిచెందిన ఘటనపై కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తానియా సోని తండ్రి విజయ్ కుమార్ కు కేంద్ర మంత్రి ఫోన్ లో పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భౌతికకాయం వీలైనంత త్వరగా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు. ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి.. పెండింగ్లో ఉన్న అన్ని ఫార్మాలిటీస్ ను త్వరగా పూర్తిచేయడంలో చొరవతీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయాన్ని కిషన్ రెడ్డి ఆదేశించారు.

# 12 ఏళ్ల నిరీక్షణకు తెర

మొదటిపేజీ తరువాయి

సాధించింది. ఫైనల్లో 221.7 పాయింట్లతో బాకర్ 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని ముద్దాడింది. ఇక షూటింగ్ ఈవెంట్లో పతకం సాధించిన తొలి భారత మహిళా అథ్లెట్గా మనూ బాకర్ ఘనత సాధించింది. కాగా, తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఓయె జిన్ (243.2 పాయింట్లు) స్వర్ణం, కిమ్ యెజి (241.3 పాయింట్లు) రజతం పతకాలు కాగా, ఈ ఈవెంట్లో 12ఏళ్ల తర్వాత భారత్‌కు పతకం లభించింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 25మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టోల్ విభాగంలో విజయ్ కుమార్ రజతం, పది మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో గగన్ నారంగ్ కాంస్య పతకాలను సాధించారు.

ఇక పతకం సాధించిన తర్వాత బాకర్ మాట్లాడింది. భగవద్గీతతో ఫైనల్లో ఒత్తిడిని జయించినట్లు చెప్పింది. 'మానసిక ఒత్తిడిని జయించేందుకు భగవద్గీత చదివాను. ప్రతి పనిలోనూ నావంతు కృషి చేసి ఫలితాన్ని ఆ భగవంతుడిపైనే వదిలేశా. విధితో మనం పోరాడలేం. తుది ఫలితాన్ని మనం నియంత్రించలేం. మెరుగైన ప్రదర్శన మాత్రమే మన చేతిలో ఉంటుంది. క్వాలిఫికేషన్ తర్వాత ముమ్ముందు ఏం జరుగుతుందో తెలియలేదు. మేం చాలా కష్టపడ్డాం. చేయగలిగినంత చేశాం. పతకం సాధించడం గొప్ప అనుభూతి. నా వెన్నంటి నిలిచిన అందరికీ కృతజ్ఞతలు. కోచ్ జస్పాల్ రాణా, స్పాన్సర్‌లకు ధన్యవాదాలు' అని తెలిపింది.



**నిన్ను చూసి దేశం గర్విస్తోంది**

**- ద్రౌపదీ ముర్ము**

'పారిస్ ఒలింపిక్స్ లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ ఈవెంట్ లో కాంస్య పతకంతో దేశానికి పతకాన్ని అందించినందుకు మను బాకర్ కు హృదయపూర్వక అభినందనలు. ఒలింపిక్స్ షూటింగ్ ఈవెంట్ లో పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా మను బాకర్ నిలిచారు. ఆమెను చూసి దేశం గర్విస్తోంది. మను బాకర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి' అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎక్స్ లో పోస్ట్ చేశారు.

**ఈ విజయం మరింత ప్రత్యేకమైనది'**

మను బాకర్ కాంస్య పతకం సాధించడంపై ప్రధాని మోదీ ఆమెకు అభినందనలు తెలిపారు. 'ఇదొక చారిత్రక పతకం. వెల్ డన్ మను బాకర్. పారిస్ ఒలింపిక్స్ లో దేశానికి మొదటి పతకాన్ని అందించావు. నీకు అభినందనలు. ఒలింపిక్స్ షూటింగ్ ఈవెంట్ లో భారత్ తరఫున పతకం సాధించిన మొదటి మహిళ మీరే. ఈ విజయం మరింత ప్రత్యేకమైనది' అని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ మను బాకర్ ను అభినందించారు.

'దేశ ప్రజల ఆశీర్వాదం వల్లే'

దేశం మొత్తం మను బాకర్ ను చూసి గర్విస్తోందని ఆమె తండ్రి రామ్ కిషన్ బాకర్ తెలిపారు. మరో రెండు ఈవెంట్లలో మను పాల్గొంటుందని, వాటిలోనూ మెరుగైన ప్రదర్శన చేస్తుందని తాము ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మనుకు ప్రభుత్వం, సమాఖ్య నుంచి చాలా మద్దతు లభించిందని వెల్లడించారు. దేశ ప్రజల ఆశీర్వాదం వల్లనే మనుకు ఇంత పెద్ద విజయం లభించిందని అన్నారు. మరోవైపు, మను బాకర్ కోసం స్పెషల్ ఫుడ్ సిద్ధం చేస్తానని ఆమె బామ్మ తెలిపారు. దేశం కోసం మను బాకర్ గొప్ప పని చేసిందని అభిప్రాయపడ్డారు. 'ఒలింపిక్స్ లో మను బాకర్ కు బంగారు పతకం వస్తుందనుకున్నాం. కాంస్యం సాధించింది. అయినా సంతోషంగా ఉన్నాం. మను ఒలింపిక్స్ లో కాంస్య సాధించడం దేశం గర్వించదగ్గ విషయం' అని మను బాకర్ బంధువు ఒకరు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
ఆదివారం, 15.06.2024
హైదరాబాద్




# యువ జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకుంటాం

- **ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం అందజేస్తాము**
- **చలసాని శ్రీనివాస రావు**

**సూర్యాపేట, విశాలభారతి** ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటామని టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన జర్నలిస్టు సందీప్ ఇంటికి మీడియా ప్రతినిధులతో కలిసి ఆదివారం వెళ్ళి సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శించి సందీప్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు సందీప్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందని అన్నారు. సూర్యాపేటలో అందరితో కలసిమెలసి పని చేస్తున్న సమయంలో సందీప్ మరణించడం సహచర జర్నలిస్టులకు చాలా భాధను కలిగించిందని ఆవేదన వెలిబుచ్చారు. సందీప్ సతీమణి, పిల్లలకు ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం అందిస్తామని, రాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి లను కలిసి సందీప్ కుటుంబ పరిస్థితి పై వివరిస్తానని అన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని తప్పకుండా సందీప్ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# శ్రీ మేధా హైస్కూల్లో అమ్మవారికి బోనాలు

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శ్రీ మేధా హైస్కూల్లో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ మేధా హైస్కూల్లో యాజమాన్యం అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. విద్యార్థులకు సాంప్రదాయాలు, పండుగల గురించి అవగాహన ఉండాలని ప్రతి ఏటా బోనాల కార్యక్రమం నిర్వహిస్తామని స్కూల్ కరస్పండెంట్ మదన్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమేధ హైస్కూల్ ప్రిన్సిపాల్ జయరెడ్డి , ఉపాధ్యాయులు అరవింద్, రమాదేవి,అశ్విని, శృతి,సోనీ, స్రవంతి,అనీషా,రాసగ్న, జ్యోతి, రిషిక, మౌనిక, కీర్తన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

- **పెద్ద ఎత్తున హాజరైన బంధుమిత్రులు..**

**చిగురుమామిడి, విశాల భారతి:** సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనాలు తీసుకొని డప్పు చప్పుళ్ళ,శివ సత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రతి రెండు ఏళ్లకోసారి పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరింత ఐక్యతతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ నవాబుపేట రెడ్డి సంఘం ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు.bఈ బోనాల కార్యక్రమంలో రెడ్డి సంఘం బంధువులు పెద్ద ఎత్తున సంతోషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాంతాల రామ్ రెడ్డి,కార్యదర్శి కాంతాల అజేందర్ రెడ్డి,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 200607 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పదోతరగతి విద్యార్థులు చదువు నేర్పించిన అప్పటి గురువులను పూజించి సన్మానించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి చిలిపి పనులు, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు.

# గీత కార్మికులకు బడ్జెట్లో సముచిత స్థానం కల్పించాలి



**సూర్యాపేట, విశాల భారతి** గీత కార్మికులకు బడ్జెట్లో సముచిత స్థానం కల్పించాలని గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, కొండ కోటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం భవనంలో జిల్లా నిర్మాణం విస్తృత కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీతా వృత్తిని ప్రోత్సహించడానికి రూ.1000 కోట్లు బడ్జెట్ కేటాయించి గీత కార్మికులు జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా వైద్య విద్యా సౌకర్యాలు వారి కుటుంబాలకు కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో కాలం పరిమితి తీరిన సొసైటీలకు ఎన్నికలు నిర్వహించి ఆ సొసైటీలకు 5 ఎకరాల భూమి చెట్ల పెంపకానికి వనరులను సమకూర్చాలన్నారు. స్వతంత్ర సమరయోధుడు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మం బిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ దొరేపల్లి శంకర్, సంఘం నాయకులు పాలకూరి బాబు, బూర వెంకటేశ్వర్లు, తొట్ల ప్రభాకర్, సొసైటీ మాజీ అధ్యక్షులు అనంతుల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- **కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి**

**భీమదేవరపల్లి విశాల భారతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బూత్ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేసి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు బీజేపీకి చెందిన అభ్యర్థులే విజయం సాధించేలా సమన్వయంతో కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊస కోయిల, కిషన్ శ్రీరామోజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్ఫూర్తితో భూ పోరాటాలు ఉధృతం చేయాలి

- **నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, విశాలభారతి** ముదిగొండ అమరవీరుల పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ముదిగొండ అమరవీరుల 17వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 190 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగినటువంటి మహత్తర భూ పోరాటం ఒక చారిత్రాత్మకమైన పోరాటమని, ఆ పోరాటం సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో పేదలకు భూములు పంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రజల పైన నాటి ప్రభుత్వం కాల్పులు పూనుకోవటం, ఆ కాల్పుల్లో ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తన ఎన్నికల వాగ్దానంలో భూములు పంచుతామని, ఇల్లు నిర్మిస్తామని చెప్పి అనేక వాగ్దానాలు చేసినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోవటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూములు భూస్వాములు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అప్పనంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని అన్నారు. భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమించుకున్న భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న కాలంలో ఎర్రజెండా నాయకత్వం భూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై సృజన్ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి** మండలం నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సృజన్ కుమార్ ని ఇప్ప పృథ్వీ రెడ్డి సహా మండల కాంగ్రెస్ నాయకులు చింతల రవీందర్ రెడ్డి, పురుషోత్తం కృష్ణ, వడ్లకొండ ప్రశాంత్, యెన్నం విజయ్, తాళ్లపెల్లి వేణు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను, అసాంఘీక శక్తులను అడ్డుకోవాలని వారు కోరారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో యువత పోలీసులకు సహకరించాలని ఎస్సై సృజన్ తనను కలిసిన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లేగ అమర్నాథ్ రెడ్డి, జాటోత్ చంద్రయ్య, రాపాక లక్ష్మణ్, తాళ్లపెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అనగాష్టమి వ్రతం ఎంతో పవిత్రమైనది

**సూర్యాపేట, విశాలభారతి** అనగాష్టమి వ్రతం ఎంతో పవిత్రమైందని శ్రీ సాయి మందిరం అధ్యక్షులు కర్ణాటి రవికుమార్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ సాయి బాబా మందిరంలో ఆదివారం అష్టమిని పురస్కరించుకొని అనగాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూలోకంలో శ్రీ మహావిష్ణువు అంశయన శ్రీ దత్తాత్రేయ స్వామి స్వయంగా చేసిన వ్రతం అనగాష్టమి వ్రతం అన్నారు. ఈ వ్రతం ఆచరించడం వల్ల తెలిసి తెలియక చేసిన పాపాలు తొలగి పోవడమే కాకుండా సుఖసంతోషాలతో ఉంటారన్నారు. వివాహం కాని వారు, సంతానం లేని వారు, గురు బలం లేని వారు ఈ వ్రతాన్ని ఆచరిస్తే శుభాలు కలుగుతాయి అన్నారు. ప్రతినెల అష్టమి రోజున మందిరంలో ఈ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక

- **గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ**
- **రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు.

గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నాణ్యతతో రోడ్డు నిర్మాణాలు చేస్తాం**

రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కిష్టాపురం తురకగూడెం, తురకగూడెం చితల్ తండా రహదారుల నిర్మాణాలకు, పాలేరులో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37మందికి రూ.8.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగడ్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆదివారం జుజ్జుల్‌రావుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## రచయితల సంఘం ఆధ్వర్యంలో పురస్కారాలు

**పటాన్ చెరు (రామచంద్రాపురం),విశాలభారతి :**మెదక్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం పట్టణంలోని కాకతీయ నగర్ రామాలయంలో పుస్తకావిష్కరణ, మెరసం పురస్కారాలు, కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్త రుక్మాభట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన 5 మెరసం పద్యరత్నాలు, శ్రీ లక్ష్మీ శతకం, శ్రీ గురు లీలామృతం, రాణి శంకరమ్మ, సుధీమణి శతకం పుస్తకాల ఆవిష్కరణ వాటి సమీక్షలు చేపట్టారు. అనంతరం సిరిసనగండ్ల వేంకటరమణాచార్యుల అధ్యక్షతన డాక్టర్ ఆచార్య వేణుకు " ప్రవచన సుధాంశు" బిరుదు మరియు మార్గం కృష్ణమూర్తి, దీపక్ న్యాతి, అద్దంకి లక్ష్మికి మెరసం పురస్కారాలు అందజేశారు. అనంతరం కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అంజయ్య, మాడుగుల భాస్కర శర్మ, మంగళంపర్తి వెంకటేశం, పల్లె పెంటారెడ్డి, ప్రత్యేక అతిథులుగా కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, శ్రీపాద రామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మజస్వామి, మెదక్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ముడుంబై ఆచార్య పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ శర్మ, ఉపాధ్యక్షులు కాశీనాథ్, కోశాధికారి బస్వరాజు, పెన్షనర్ల సంఘం జనరల్ సెక్రటరీ రాములు, మెరసం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## సాహిత్యం సమాజహితాన్ని ప్రేరేపిస్తుంది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** సాహిత్యం సమాజహితాన్ని సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు. అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రముఖ వైద్యులు డా భూపెష్ కుమార్,సుజాతమ్మ కిరణ్ కుమార్,సత్తార్, చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## కీసరలో అదుపుతప్పిన ఇన్నోవా కారు

**విశాలభారతి,కీసర :** కీసర పోలీస్ స్టేషన్ కి అతి సమీపంలో ఆదివారం పెద్ద ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళ్తే నాగారం నుండి కీసర వైపుకి వెళ్తున్న ఇన్నోవా కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న హోటల్ లోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయానికి హోటల్ వద్ద రద్దీగా జనాలు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలు అయ్యాయి.ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి అక్కడ ఉన్న ప్రజలు అనుకుంటున్నారు.ఈ ప్రమాదాలకు అసలు వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ పై అవగాహన లేకపోవడం అలాగే మద్యం తాగి నడపడం,అతి వేగంగా వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి స్థానికులు అనుకుంటున్నారు.

## బెల్లంపల్లిలో క్రికెట్ ఎంపిక పోటీలు

**బెల్లంపల్లి, విశాల భారతి** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎ ఎం సి గ్రౌండ్స్ లో ఆగష్టు 1 వ తేదీన మంచిర్యాల జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, జిల్లా కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ జాడి శేఖర్ తెలిపారు. అండర్ 19, అండర్ 23 విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అదే రోజు ఉదయం 8 గంటలకు ఆధార్ కార్డు, తెల్లని దుస్తులు, క్రికెట్ కిట్ తో హాజరు కావాలన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జోనల్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అనంతరం హైద్రాబాద్ లో టోర్నమెంట్ కు ఎంపిక చేస్తామని



వారు తెలిపారు. వివరాలకు 8555878258, 7981098099 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

## విధులు నిర్వహిస్తున్న హోంగార్డు మృతి

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ముత్తన్న ఆదివారం మృతి చెందారు. గత 15 రోజుల క్రితం ఇంటి వద్ద బీపీ ఎక్కువ కావడంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గత పదిహేను రోజుల నుంచి ఆయనకు వైద్యం అందినప్పటికిని తలలో నరాలు చిట్లి పోవడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల ఎస్సై వినయ్ కుమార్ తోటి కానిస్టేబుల్స్, హోంగార్డ్స్ కి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియలు కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు.





## టెక్నాలజీ కళాశాలలో ముగిసిన జాతీయ సెమినార్

- ఘనంగా ప్రో.బసవ రావు వీడ్కోలు సభ

**సికింద్రాబాద్ ,విశాలభారతి :**ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ సీనియర్ ఆచార్యులు వి.వి.బసవరావు పదవీ విరమణ సందర్భంగా రెండు రోజులపాటు జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ సపరేషన్ ప్రాసెస్ లో భాగంగా జేఎన్టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ మెంబ్రేన్ టెక్నాలజీ పై గెస్ట్ లెక్చర్స్ వెలువరించారు. అనంతరం సీనియర్ ఆచార్యులు వి.వి.బసవరావు పీహెచ్డీ విద్యార్థులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలు కళాశాలాల ఫార్మసీ కళాశాలాల యజమానులు ఆచార్య వి.వి.బసవ రావు ని సన్మానించారు. హోటల్ మేనేజ్మెంట్ నుండి వచ్చిన కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆచార్య వి.వి. బసవ రావు గురించి కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ హెడ్ ఆచార్య ఎస్.శ్రీను నాయక్, కోకన్వీనర్ వి.భాస్కర్, కళాశాల అల్యూమిని అసోసియేషన్ సెక్రటరీ సి.పి.రాములు, ఆర్.కిరణ్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు కళాశాల ఆచార్యలు ఆచార్య వి . వి.బసవరావు శిష్యులు, కుటుంభ సభ్యులు, నాన్ టీచింగ్ సిబ్బంది , ఉద్యోగులు పాల్గొన్నారు.



## సంత మల్లన్న శ్రావణమాస దీక్షలు ప్రారంభం

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో సంత మల్లన్న దీక్షలు ప్రారంభమయ్యాయి. గ్రామస్తుల కొంగు బంగారం అయినటువంటి సంత మల్లన్న దీక్షలను శ్రావణమాసం ప్రారంభం కావడంతో ఆదివారం 33 మంది స్వాములు దీక్ష స్వీకరించారు. ఈ దీక్షలు 41 రోజుల పాటు ఉంటాయని స్వాములు తెలిపారు. అనంతరం భక్తిశ్రద్ధలతో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి దీక్షలు విరమిస్తామని వారు తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కులను నెరవేర్చాలని కోరుకుంటామన్నారు. పంటలు సమృద్ధిగా పండి అంక్సాపూర్ గ్రామానికి కాకుండా చుట్టుపక్కల రైతులు కూడా సుభిక్షంగా ఉండాలని సంత మల్లన్నకు పూజలు నిర్వహిస్తారని తెలిపారు.



## వర్షానికి కూలిన ఇండ్లు.. ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బాల్కొండ నియోజకవర్గం మెండోర మండల కేంద్రానికి చెందిన గోలి అమ్మాయి, చెన్న నర్సు, కంతం దేవాయిల ఇండ్లు కూలిపోయాయి. ఇండ్లు కూలిపోవడంతో వారు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తక్షణం ఆ ముగ్గురికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని తక్షణం అందించాలని తెలిపారు. దాంతో నాయకులు వారికీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వాధికారులను నష్టాన్ని అంచనా వేసి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండుగ

**వేల్పూర్, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ అయిన బోనాల పండుగను వేల్పూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్నటువంటి అన్ని దేవతలకు గంగాజలాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక మొక్కులను చెల్లించారు. గ్రామాలలోని మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి గండ దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ వనభోజనాలకు వెళ్లి ఆనందంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా ఆషాడమాసంలోని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## పచ్చటి మొక్కలు భవిష్యత్తు తరాలకు భరోసా

- కన్నె ప్రేమలత సురేందర్

**బాల్కొండ, విశాల భారతి:** పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 5,9,11,12 వార్డులలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణ, వార్డ్ కౌన్సిలర్లు బోదిరె నర్సయ్య,మల్లెల రాజశ్రీ లక్ష్మణ్,షమీం బేగం,మల్లెల అనుపమ ప్రసాద్,ఐదోవ వార్డు అధ్యక్షుడు నెల్లూరు లింబాద్రి,మెప్మా, మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## బోనం ఎత్తిన పట్నం సునీతమ్మ

**ఎల్బీనగర్ విశాలభారతి :**ఆషాఢ మాసం బోనాల పర్వదినం సందర్భంగా ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనిలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం ఆవరణలో కొండ పోచమ్మ అమ్మవారిని, కనకదుర్గ అమ్మవారిని మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత రెడ్డి దర్శించుకొని ప్రత్యేక బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి భుజాంగరెడ్డి, పిన్నింటి పద్మారెడ్డి, యుగంధర్ రెడ్డి, వీరేశం, బాలాజీనాద్, కరుణాకర్ రెడ్డి, నందారెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, పటోళ్ల మాధవ రెడ్డి, ప్రశాంత్, జానకిరామ్, రామారావు, పద్మజ, అరుణ, వాణి, లాస్య, జీవిత, తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల వేడుకలలో జక్కిడి

**ఎల్బీనగర్ విశాల భారతి :**ఎల్. బి నగర్ నియోజకవర్గంలో మన్సూరాబాద్ పోచమ్మ ఆలయం, బాంబే కాలనీ, జడ్జెస్ కాలనీ,ఇందిరానగర్, మాల్ మైసమ్మ, రాజీవ్ గాంధీ నగర్, మరియు పలు కాలనీలో అమ్మవారి ఆలయాలను ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి దర్శించుకోని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,ఆ అమ్మవారి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళ్లెం నరసింహారెడ్డి, పుల్లయ్య, కార్యదర్శి ఎర్ర మహేందర్, పృథ్వీ రాజ్, నర్సింహా రావ్,శ్యామల్ రెడ్డి,విఠల్ రెడ్డి,విజయ భాస్కర్, అంజయ్య గౌడ్, రంగా రెడ్డి, రాములు, రమేష్, అజయ్, సేవాదల్ నాయకులు సన్నజాజుల గిరి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో బోనాల ఉత్సవాలు

**బాల్కొండ, విశాల భారతి** తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను భీమ్‌గల్ పట్టణంలోని గంగా విద్యా నికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు బోతరాజు వేషధారణతో విన్యాసాలను చేశారు. అనంతరం పాఠశాల నుండి పోచమ్మ తల్లికి ఆలయం దగ్గరికి డప్పు చప్పుళ్లతో, నాట్యాలతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగను సందడిగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వార్థం కోసం సంఘం పేరు దుర్వినియోగం

- బదిలీలపై ఎటువంటి పత్రిక ప్రకటనలు ఇవ్వలేదు
- తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు

**విశాలభారతి,హైదరాబాద్:**వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో జరుగుతున్న బదిలీలపై తాము ఎటువంటి పత్రిక ప్రకటనలు ఇవ్వలేదని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాల పేరిట కొన్ని దిన పత్రికలలో వచ్చిన వార్తలలో తమకు సంబంధం లేదని తెలియచేశారు. కొంతమంది ఉద్యోగులు తమ స్వార్థం కోసం సంఘం పేరును దుర్వినియోగం చేసి తప్పుడు వార్తలు



ప్రచారం చేస్తున్నారని వారి దృష్టికి వచ్చింది. వారి పై తప్పని సరిగా చర్యలు ఉంటాయని అన్నారు. వైద్యారోగ్య శాఖ సంచాలకులు కర్ణన్ ఐఏఎస్ పారదర్శకంగా పని చేస్తున్నారని వారు తెలిపారు. కొంతమంది స్వార్థపరుల వల్ల బదిలీలలో కొన్ని ఆటంకాలు జరిగాయని వారి వల్లనే ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని అన్నారు.




# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ పరిధిలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

- **బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**బోడుప్పల్,విశారభారతి:**బోడుప్పల్ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీ.పీసీ సీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్‌లో ఘనంగా బోనాల జాతర ఉత్సవాలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ ఉత్సవాలు వాడవాడల అంగరంగ వైభవంగా ,ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక ప్రజలు బోనాల ఉత్సవాలు జరుపుకున్నారు.ఆషాడం మాసం బోనాలు ఉత్సవాలను పురస్కరించుకొని చందా నగర్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయంలో స్థానిక ప్రజలు బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉత్సవాల్లో భాగంగా డప్పు దరువులు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

- **కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్పల్లి నియోజకవ ర్గంలో ఆషాడ మాస బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వాడ వాడల అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయాలను సర్వాంగ సుందరంగా రకరకాల పూలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాల సాకను సమ ర్పించారు. ఉత్సవంలో భాగంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో, దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హైదర్ నగర్ మైసమ్మ ఆల యం,కెపి హెచ్బి కాలనీలోని నల్ల పోచమ్మ,అల్లాపూర్, మూసాపేట,భరత్ నగర్ లోని చిత్తారమ్మ,బాలానగ ర్లోని అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలందరూ సుఖసం తోషాలు, ఆయురారోగ్య,అష్టైశ్వర్యాలతో విలసిల్లాల ని అమ్మవారిని వేడుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు నాగిరెడ్డి,తూము వేణు,శేరి సతీష్ రెడ్డి, పుష్ప రెడ్డి ,లక్ష్మయ్య,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు బుట్టొ రాంబాబు,నూతి రాంబాబు నాయుడు ,సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణరాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను హాఫీస్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు డు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసి శాలువాతో సత్కరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడి చితడే

- **చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు**

**చింతపల్లి, విశాల భారతి** ఒకప్పుడు రిజర్వాయర్ కు ఇసుక తరలింపు నేపథ్యంలో భారీ వాహనాలు నడిచిన తారురోడ్డులు మట్టి రోడ్లుగా దర్శనమిస్తు న్నాయి. ఇటీవల రెండు మూడు రోజులు కురిసిన వర్షాలకు మట్టి రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచి ప్రజలు అడుగుతీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడతామోనని భయపడిపోతున్నారు. మండలంలోని చింతపల్లి నుండి వర్కాల, రాయినిగూడెం, కిష్టరాయినిపల్లి అదేవిధంగా వింజమూరు ప్రధాన రహదారి నుండి వింజమూరు, బద్దంవారి గూడెం, కుర్మపల్లి, కిష్ట రా యినిపల్లి, గౌరారం గ్రామం నుండి హరిజనపురం, తుంగపాడు వరకు కిష్టరాయినిపల్లి రిజర్వాయర్ కు చింతపల్లి నుండి భారీగా ఇసుక టిప్పర్లు వెళ్లడంతో వర్షానికి రోడ్లు గుంతలుగా మారి ప్రయాణించాలం టే ద్విచక్ర వాహనాలు, ఆటోలు తదితర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి పోయేవారు, వ్యాపారులు, విద్యార్థులు, వ్యవసా యదారులు రావాలంటే ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే నిద్రమేల్కొని ఈ రహదారులను పునరుద్ధరించి జనజీవనాని కి అనువుగా ఉండేలా రోడ్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు.





కిష్టరాయినిపల్లి రిజర్వాయర్ కు చింతపల్లి, గడియ గౌరారం మీదుగా నుండి ఇసుక టిప్పర్లు నడవడంతో రోడ్లు బాగా ధ్వంసమై ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని హరిజనాపురంకు చెందిన ఎస్ఎంసి పాఠశాల చైర్మన్ కంబాలపల్లి రామకృష్ణ ఆరో పిస్తున్నారు.

**కంబాలపల్లి రామకృష్ణ హరి జనపురం ప్రాథమిక పాఠశాల చైర్మన్**



రహదారులన్నీ రోతగా తయరైనా ఆర్అండ్‌బీ అధి కారుల పర్యవేక్షణ శూన్యం, కనీసం పంచాయతీ అధికారులు గానీ, మండల స్థాయి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని బిజెపి చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీను విమర్శిం చారు .

**గొడుగు శీను బిజెపి మండల ఉపాధ్యక్షుడు**



రాయినిగూడెం క్రిష్టరాయనపల్లి వరకు వెళ్లే రహదారి నడవడానికి కూడా వీలు లేనంతగా గుంతలలో నీరు నిండి వాహనదారులు రైతులు పొలం పొలంలో వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని దూదిమెట్ల యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు .

**దూదిమెట్ల యాదయ్య**
**రాయిని గూడెం గ్రామస్తులు**



# పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి;**ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్ గ్రామ పంచాయతీ సెక్రట రీ గా ఐదు సంవత్సరాలపాటు సేవలందించి, గ్రామ అభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించిన సాయి కుమార్ బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామ పాలక మండలి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుకల యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తనతో పాటు ఐదు సంవత్సరాలపాటు సేవలందించిన సాయి కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగటి నాగమణి ,ఉపసర్పంచ్ బాసాని రాజి రెడ్డి , వైస్ చైర్మెన్ సామరవీందర్ రెడ్డి , వార్డు సభ్యులు పి నగేష్,జంగారెడ్డి,కృష్ణ,లావణ్, శివరాణి, ప్రేమలత, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మాదాపూర్ లోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కువైట్ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు చల్లా వేదవల్లి ప్రసాద్, శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత వైభవంగా అలరించారు. వినాయక కౌతం, సరస్వ తి స్తుతి, ఆధ్యాత్మ రామాయణ కీర్తన,నారాయణ తీర్థుల తరంగం,దుర్గ స్తుతి,మండూక శబ్దం, దశా వతారాలు,కొలువైతివారంగా సాయి, గోవిందా నామాలు,మొదలైన అంశాలను కళాకారులూ విష్ణు ప్రియా, ఆరాధ్య, నేహా, వేదశ్రీ,ధన్య,శ్రీమోహన,సా యిమణిశ్రీ,రాగ, వైష్ణవి,కార్తీక,సంజన,షణ్ముఖ లక్ష్మి, సౌమ్య, అనన్య మొదలైన కళాకారులు ప్రద ర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు.ఈ కళాకారులూ అందరు కువైట్ నుండి విచ్చేసిన వారు కావడం విశేషం.




# ఘనంగా బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు

- **అమ్మవారికి సామూహికంగా బోనాలు సమర్పించిన.**
- **రామ్ రెడ్డి నగర్ కాలనీ వాసులు.**

**బోడుప్పల్ ,విశాలభారతి:**బోడుప్పల్ లో బంగారు మైసమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా ని ర్వహించారు. మహిళలు. చిన్నారి కార్తిక బోనంతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు భక్తులు పాల్గొ న్నారు.

**రామ్ రెడ్డి నగర్ కాలనీలో ఘనంగా బోనాలు.**

బోడుప్పల్ లోని 17వ డివిజన్ పరిధిలో రామ్ రెడ్డి నగర్ కాలనీ వాసులు బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి నగర్ కాలనీ లో కొలువుతీరినటువంటి అమ్మవార్లకు మహిళలు బోనాలు సమర్పించి సాక పోశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కాలనీ ప్రతినిధులు అందరూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు



చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హరి శంకర్ గౌడ్. అశోక్ రెడ్డి. బాలు. కృష్ణ. రాజేష్. రాజు. మల్లేష్ గౌడ్. సుశీల్. రవి. మల్లేష్. వెంకన్న. కిరణ్. అక్షయ్ గౌడ్. జగదీష్ . సాత్విక్ . సంజయ్. శశి ప్రీతమ్. మునుకుంట్ల సోమయ్య. మధు. రిత్విక్ . విజ్ఞజిత్ .తదిత రులు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**ఆషాఢ మాస బోనాలు సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఘనంగా బోనాల ఉత్స వాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగం పల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరికి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ సహక రిస్తుందన్నారు. బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడు కున్నారు,అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లు, సీనియర్ నాయకులు, మిరియాల రాఘవ రావు, రామ్ మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్ ము దిరాజ్,గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,ఆ లయ కమిటీ నిర్వాహకులు,భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధి లోని ఇజ్జత్ నగర్,సాయి నగర్ లో గల అమ్మవారి దేవాలయంలో బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడు తూ...తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా ప్రజ లందరికి శుభాకాంక్షలు తెలిపారు.అమ్మవారి దీవె నలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానని తెలియచేశారు.శేరిలిం గంపల్లి నియోజకవర్గం లోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకు నేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగ జరుపుకునేల కృషి చేస్తున్నారని తెలిపారు.బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చే శామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, రాంచందర్,సంతోష్ లక్ష్మణ్ నాయక్,గోపాల్ నాయ క్,భక్తులు,కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిన్నారంలో విశ్వకర్మల బోనాలు

**పటాన్ చెరు,విశాలభారతి:**జిన్నారం మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగను నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి ఉపవాసాలతో గ్రామదేవతలకు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. గాంధీనగర్ నుండి పోచమ్మ ఆలయం వరకు బోనాలు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి సమర్పిం చారు. పోతరాజుల ఆటలతో డప్పు దరువుల మధ్యలో బోనాల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు జిన్నారం మండల అధ్యక్షుడు రామ్మూర్తి చారి



జీతాచారి ఆనంద్ చారి భిక్షపతి చారి శ్రీధర్ చారి నాగేష్ చారి వీరేశ్ చారి శ్రీనివాస్ చారి అశోక్ బాలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**నాగర్ కర్నూలు, విశాల భారతి:** నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం, పోల్కంపల్లి గ్రామంలో వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా విగ్రహం దాదాత బోగరాజు శ్రీనివాస్(భవన నిర్మాణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి) ఆధ్వర్యంలో సురేంద్ర అధ్యక్షత వహించి నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ కన్వీనర్ కొలుకులపల్లి రాధిక హాజరై మాట్లాడుతూ నాడు భూమికోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు దొరలపై తిరుగుబాటు జెండా ఎగరే వేసింది చాకలి ఐలమ్మ ఐలమ్మ చేసిన భూ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది వీర తెలంగాణ విప్లవ పోరాటాలకు ఒక ముఖ చిత్రంగా నిలిచింది చాకలి ఐలమ్మ దేశ్ముఖ్ దుర్మార్గాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర చాకలి ఐలమ్మది నేటి యువత ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ఫౌండర్ చైర్మన్ (రచయిత)నాగిళ్ళ శంకర్,కోఆర్డినేటర్ పగిళ్ల సందీప్, సురిగల రమేష్, చిలికేశ్వరం శ్రీనివాస్,మరియు కళాకారులు రేలారే గంగ,మద్దెల సందీప్,యక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# అందుడికి కోసం ఇల్లు నిర్మించిన ఎస్పీ

- ఔదార్యాన్ని చాటుకుంటున్న ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకున్
- నరసింహుల పేట మండలంలో అందునికి ఇల్లు కట్టించిన జిల్లా ఎస్పీ

**డోర్నకల్, విశాల భారతి:** ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సామాజిక రుగ్మతలను రూపు మాపడమే కాదు మానవీయ కోణాన్ని ఆవిష్కరించడంలో మాకు మేమే సాటి అని నిరూపిస్తున్నారు మానుకోట జిల్లా పోలీస్ లు.జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్ నాద్ కేకూన్ తన మార్కు చూపిస్తూ జిల్లాలో గుడుంబా,నల్ల బెల్లం,గంజాయి సాగు రవాణాపై ఉక్కు పాదం మోపుతూ అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు. జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ ప్రమాదాల బారిన పడి అమాయక కుటుంబాలు రోడ్డున పడటం తో చలించిన ఎస్పీ రోడ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి, అటవీ ప్రాంత యువకులుకి వాలీ బాల్, క్రికెట్ కిట్స్ అందివ్వడం లాంటి సామజిక కార్యక్రమాలు చేస్తు కమ్యూనిటీ పోలీసింగ్ చేస్తూ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ మానవీయతను



చాటుకుంటున్నారు. అసాంఘిక కార్యకలపాల పై దృష్టిని కేంద్రీకరించే పోలీస్ బాస్ కు నర్సింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామానికి చెందిన అంధత్వం గల వ్యక్తి దీనస్థితి నీ గురించి స్థానిక ఎస్ ఐ గండ్రతి సతీష్ ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు. ఎస్పీ ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని వ్యక్తి దీనస్థితి నీ చూసి చలించిన ఎస్ ఐ తక్షణ సహాయంగా కొన్ని నిత్యావసర వస్తువులను అందించడం తో పాటు బాధితుడికి ఉండటానికి ఇల్లు లేని విషయాన్ని ఎస్పీ దృష్టికి ఎస్ ఐ సతీష్ తీసుకెళ్లారు. స్పందించిన ఎస్పీ ఇంటి నీ నిర్మించి ఇచ్చే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.తన వంతుగా సహాయం చేయడం తోపాటు నర్సింహుల పేట స్టేషన్ సిబ్బంది,కొంత మంది దాతలను ముందుకొచ్చేల చేశారు.మానవీయ కోణంలో స్పందించి సహాయం అందించడంలో తోడ్పాటు ఇచ్చిన జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబంతో పాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



గోదావరి ముప్పు

## ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో ఏడిజెర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బొమ్మన పల్లి గ్రామంలోని గోదావరి ముప్పు ప్రాంత కుటుంబాలకు వెంకటాపురం సర్కిల్ సిఐ బండార్ కుమార్ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ బండార్ కుమార్ మాట్లాడుతూ గోదావరి ముప్పు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరికి కొట్టుకు వచ్చిన వ్యర్థాల పట్ల జాగ్రత్తగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతానికి వచ్చినట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.

# అద్దెకు ఆర్టీసీ బస్సులు

**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ డిపో నుండి పెళ్లిళ్లకు శుభకార్యాలకు, విహారయాత్రలకు బస్సులు అద్దెకు ఇవ్వబడును. ఆగస్టు నెలలో పెళ్లి ముహూర్తాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇచ్చేందుకు మహబూబాబాద్ డిపో సిద్ధంగా ఉందని. డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసినారు.ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యంతంగా పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేసినారు.ఈ అవకాశాన్ని మహబూబాబాద్ పరిసర ప్రజలు ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల లకు ఫోన్ నంబర్ 9948214022, 9989009327 లను సంప్రదించగలరు.





## నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థికశాతం

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భైరబోయిన సైదులు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సకినాలు నర్సయ్య, మాచర్ల భాస్కర్, చిలుకూరి లక్ష్మణ్, రూపని యాదగిరి,రాయవరపు గోపి, పోలెపాక వెంకనర్సు, రూపని సునీల్, పెంటగొని శ్రీను,బూత్కూరి అంతి రెడ్డి కలిసి మొత్తంగా 12,200 రూపాయలు, 50 కేజీల బియ్యం తమ వంతు సహాయంగా మృతుని కుమారుడు భైరవ వెంకన్నకు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దపాటి చందు, ఐలపాక శీను, బెల్లి ఎల్లయ్య,రాయరపు వెంకన్న, పోలేపాక చింటూ,పోలెపాక వెంకన్న, రూపని నరసింహ, రాచమల్లు వీరయ్య,సూర సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిటా ఫీవర్ సర్వే

- వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి
- ప్రాథమిక వైద్యాధికారి కారం మధు

**కరకగూడెం, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కారం మధు ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని వెంకటాపురం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే ఇంటింటా ఫీవర్ సర్వే చేశారు, మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. వర్షాకాలం మంచి నీళ్ల తాగేటప్పుడు నీళ్ళని కాచి చల్లార్చి వడబోసుకొని తాగాలని, అలాగే రాత్రి సమయం లో పడుకునేటప్పుడు దోమతెరలు వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు అని వారికి సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఈసం నాగేశ్వరరావు తో కలిసి పరిశుభ్రత పై తీసుకోవాల్సిన సూచనలను ఇచ్చారు. రోజంతా వర్షం కురుస్తున్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పంచాయతీరాజ్ సెక్రటరీ వారి సిబ్బంది అంతా కూడా ఊరంతా కలియ తిరుగుతూ ఫీవర్ సర్వే మరియు డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మ,రుక్మిణి,వెంకట్రాపురం పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 12 న బీసీ డిమాండ్స్ డే

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం
- సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు

**పాలకీడు, విశాలభారతి:** హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్న బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. ప్రకటించిన ప్రకారం అమలు చేయాలని బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల్లో.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఉన్నారని అన్నారు. అలాగే 56 శాతంగా ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో కేవలం 9000 కోట్లు మాత్రమే కేటాయించారని, అట్టి బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ధనుంజయ నాయుడు తన ప్రసంగంలో పేర్కొన్నారు. బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం ఆగస్టు 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్ల ముందు ''బీసీ డిమాండ్స్ డే' గా ధర్నాలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.



## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి ఈరోజు మరిపెడ కేంద్రంలో అనారోగ్యంతో తుది శ్వాస వీడడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, గ్రంధాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి పార్థియా దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవికుమార్ మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న నాయక్, మాజీ ఓడీసీఎం చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, అచ్యుత రావు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టళ్ళ సమస్యలను పరిష్కరించాలి

- హాస్టల్ లో సర్వే లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్ ల్లో పేర్కపోయిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సర్వే నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా హాస్టల్లోఅమలు కావటం లేదని విద్యార్థులు మా సర్వేలో వెల్లడించినట్లు తెలిపారు. హాస్టల్లో 15 మరుగుదొడ్లు ఉండగా అందులో ఏదీ సక్రమంగా పనిచేయటం లేదని, నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని రిపేర్ చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరారు. ప్రతి ఆదివారం విద్యార్థికి 150 గ్రాముల చికెను పెట్టవలసింది ఉండగా, కేవలం మూడు ముక్కలు వేసి వార్డెన్లు దులుపుకుంటున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చినట్లు లచ్చయ్య ఆరోపించారు. త్రాగే నీరు, రోజువారీగా వాడే వాటర్ లో శుభ్రంగా లేవని ట్యాంకులలో నాచు పెరిగిపోయిందన్నారు. దీంతోవిద్యార్థులకు దురద, గజ్జి తో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ కు ప్రతివారం హెల్త్ క్యాంపులు నిర్వహించాల్సి ఉండగా, ఒక్కసారి కూడా రాలేదని తెలిపారు. అంతేగాక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల వినోదాలకు, విద్యకు, సంస్కృతి సంప్రదాయాలకు దూరం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



# గోదారిలో టేకు దొంగలు

- లక్షల రూపాయలు అక్రమార్కుల పాలు

**మణుగూరు, విశాలభారతి:** రామానుజవరం కొండాయిగూడెం వద్ద ఉన్న గోదావరిలో అక్రమార్కులు పుష్ప సినిమాను గుర్తుచేస్తున్నారు. వర్షాకాలం ముందు అడవిలో భారీ టేకు మొద్దులను నరికి గోదావరి చుట్టుపక్కల ఇసుకలో పాతిపెట్టారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వర్షాకాలం మొదలుకాగానే అక్రమార్కులు పాతిపెట్టిన టేకు మొద్దులు వరదకు కొట్టుకొస్తున్నాయి. దీంతో అక్రమార్కులకు గోదావరిలో పడవల సహాయంతో టేకు మొద్దులను ఒడ్డుకు చేరుస్తున్నారు. అక్రమార్కులు పడవలు వేసుకొని గోదావరి చుట్టూ తిరుగుతూ కనిపించిన టేకుమొద్దులను అందుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందలకు పైగా టేకు మొద్దులు కొట్టుకు రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. చుట్టుపక్కల పాత పెట్టినప్పుడు అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఏం చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, టేకు దొంగలు చేతులు కలపడంతోనే లక్షల రూపాయల సరుకు దొంగల పాలవుతుందని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అడవి సంపదను కాపాడాల్సిన అటవీ అధికారులే అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు. దీంతో అక్రమార్కుల ఆదాయం మూడు పూవులు ఆరు కాయలుగా సాఫీగా సాగుతోంది. అక్రమార్కులు చెట్లను కొంతమంది అధికారులు సహాయంతోనే నరికి గోదావరి ఇసుక రీచ్ లో పాతి పెడుతున్నారు. గోదావరి పెరిగే సమయాన్ని అదను చూసుకొని పడవల సహాయంతో గోదావరిలో కొట్టుకు వస్తున్న టేకు మొద్దులను అందిన కాడికి అందుకుంటున్నారు.అందుకున్న టేకు మొద్దులను గుట్టుచప్పుడు కాకుండా అక్రమార్కులు తమ గృహాలకు తరలిస్తున్నారు.



## పదవికి మాత్రమే విరమణ.. ప్రజాసేవకు కాదు

- సన్మాన కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేల
- ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టం
- బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**కొత్తగూడెం, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో జిల్లా పరిషత్ చివరి సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పాలకమండలి సభ్యులుగా వచ్చే నెల 6 వ తేదీ నాడు 5 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన జడ్పిటిసిల పాలకవర్గం సభ్యుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లు ముఖ్య అతిథులుగా సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ ప్రజలు తమకు ఇచ్చిన ఐదు సంవత్సరాల పరిపాలనకు సహకరించిన అధికారులు పార్టీ నాయకులకు ఆమె పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి అధికారులు ఎంతో సహకరించారని కొనియాడారు. ప్రతిప్రజా ప్రతినిధి అయిదు సంవత్సరాలకు తన పదవికి వీడ్కోలు పలకగ తప్పదని ఆమె వివరించారు. కరోనా మహమ్మారి తో పాటు గోదావరి వరదలకు అప్పుడు కూడా మండల అధికారులు పార్టీ శ్రేణులతో కలిసికట్టుగా తమ వంతు సహాయ సహకారాలు అందించామని ఆమె అన్నారు. ప్రజా సేవ చేయాలని సంకల్పంతో రాజకీయాలకు వచ్చి ప్రజాప్రతినిధులు గా ఎన్నికైన వారికి మాత్రమే పదవీ విరమణ ఉంటుందని ప్రజాసేవకు కాదని ఆమె అన్నారు. చివరి పాలకవర్గ సమావేశంలో బూర్గంపాడు మండలంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు వైద్యం పరిశుద్ధ అంశాల మీద అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు

- ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి:**ఆషాఢ మాసం బోనాల పండగ సందర్భంగా భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలో ఆమె పాల్గొన్నారు. పాత రామచంద్రాపురంని పోచమ్మ తల్లి, భేల్ పెద్దమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ సింధూ పాల్గొన్నారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజికవర్గం ఎంఐజి కాలనీలో గల శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ సభ్యులు కార్పొరేటర్ గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్



బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**అమ్మవారికి భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు..**

రామచంద్రాపురంలో బోనాల ఉత్సవాలు సంధర్బంగా పాత రామచంద్రాపురం, కచిరెడ్డిపల్లిలోని పోచమ్మ ఆలయంలో మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజికవర్గం ఎంఐజి కాలనీలోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే అరకేపూడి గాంధీతో కలిసి ఆదర్శ్ రెడ్డి పూజలు చేశారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి

- లాకావత్ యాకు నాయక్


**తుంగతుర్తి, విశాలాభారతి:** గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో ఆగస్టు 2న సెక్రటేరియట్ ముందు గాంధేయ మార్గంలో నిరసన చేపడుతామని అన్నారు.





# హీరో ధనుష్ బర్త్ డే స్పెషల్ పోస్టర్ కుబేర

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల, సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లు , గ్లింప్స్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశారు. ఈరోజు ధనుష్ పుట్టినరోజు. శేఖర్ కమ్ముల కుబేర టీం ధనుష్ పుట్టినరోజునుఅద్భుతమైన పోస్టర్ తో సెలబ్రేట్ చేసుకుంది. పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. ఇదివరకూ ఎన్నడూ చేయని క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు ధనుష్. ఇందులో ధనుష్ పెర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవల్ లో వుండబోతోంది. అద్భుతమైన స్టార్ కాస్ట్, టాప్ నాచ్ టెక్నికల్ టీంతో శేఖర్ కమ్ముల కుబేరు హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. హై బడ్జెట్ సోషల్ డ్రామా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా, జిమ్ సర్భ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషనvw్స ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.






# నేడు "రాజా సాబ్" ఫ్యాన్ ఇండియా గ్లింప్స్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి రెబల్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న అప్డేట్ వచ్చేసింది. ఈ సినిమా నుంచి ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ను రేపు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. "రాజా సాబ్" సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" సినిమా ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ రేపు సాయంత్రం 5.03 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు. ఈ గ్లింప్స్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో వింటేజ్ కారు ముందు ప్రభాస్ పింక్ సూట్ లో స్టైలిష్ గా కనిపిస్తున్నారు. "రాజా సాబ్" సినిమాలో ప్రభాస్ లుక్, మేకోవర్ చాలా కొత్తగా ఉండబోతోంది. డార్లింగ్ ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా స్క్రీన్ మీద చూడాలనుకుంటున్నారో, డైరెక్టర్ మారుతి అలా "రాజా సాబ్" మూవీని రూపొందిస్తున్నారు. సూపర్ హిట్ సినిమాలతో టాలీవుడ్ లో దూసుకెళ్తున్న ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. "రాజా సాబ్" పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ,మలయాళ, కన్నడ, హిందీలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రస్తుతం "రాజా సాబ్" సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది.

# 'సరిపోదా శనివారం' నుంచి క్రూషియల్ క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్ గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సినిమాలోని కీలక పాత్రల ఫస్ట్ లుక్స్ ని రిలీజ్ చేశారు. భద్ర గా అదితిబాలన్, గోవర్ధన్ గా అజయ్, కూర్మానంద్ గా మురళీ శర్మ, నారాయణ ప్రభ గా అజయ్ ఘోష్, కాళి, మార్టిన్, సుధగా హర్షవర్ధన్, కమలాకర్ గా శుభలేఖ సుధాకర్ క్యారెక్టర్స్ ని పరిచయం చేశారు. అలాగే ఈ మూవీ లో సోకులపాలెం చాలా క్రూసియల్ గా వుంటుంది. సోకులపాలెం వరల్డ్ ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ పోస్టర్ రివిల్ చేశారు. ఫైనల్ గా మార్ డాలా క్యాప్షన్ తో సూర్యగా నాని బ్రాండ్ న్యూ పోస్టర్ ని షేర్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్ లో చూస్తున్న పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'లక్కీ భాస్కర్'' చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదల



వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతా రామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ''లక్కీ భాస్కర్'' సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, "శ్రీమతి గారు" గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదలైంది. జులై 28న దుల్కర్ సల్మాన్ పుట్టిన రోజు సందర్భంగా "లక్కీ భాస్కర్" నుంచి టైటిల్ ట్రాక్‌ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ పాట మనల్ని 198090ల రోజుల్లోకి తీసుకెళ్తోంది. వాయిద్యాలు వినియోగించిన విధానం, ముఖ్యంగా లెజెండరీ సింగర్ ఉషా ఉతుప్ గాత్రం.. ఈ గీతాన్ని ఓ కమ్మటి విందు భోజనంలా మలిచాయి. గీత రచయిత రామజోగయ్య శాస్త్రి మరోసారి తన కలం బలం చూపించారు. "శభాష్ సోదరా.. కాలరెత్తి తిరగరా.. కరెన్సీ దేవి నిను వరించెరా" అంటూ తనదైన సాహిత్యంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. కథానాయకుడి పాత్రను ఆవిష్కరించడంతో పాటు, శ్రోతలలో స్ఫూర్తి నింపేలా సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్‌కుమార్ ఈ పాట కోసం 1980ల నాటి ఇండిరాక్‌ని ప్రస్తుత తరానికి తగ్గట్టుగా స్వరపరిచారు. ఈ గీతం ప్రస్తుత గీతాలకు భిన్నంగా సరికొత్త అనుభూతిని ఇస్తుంది. వయసు, భాషతో సంబంధం లేకుండా సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునేలా ఉంది.



# మహానటి విషయంలో ఆ డౌట్లు అక్కర్లేదు..!

తన సహజ నటనతో సౌత్ ఆడియన్స్ అలరిస్తూ వస్తున్న కీర్తి సురేష్ మహానటి సినిమాతో నేషనల్ అవార్డ్ పర్ఫార్మెన్స్ ఇచ్చింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన మహానటి సినిమాలో కీర్తి సురేష్ ని సెలెక్ట్ చేశారని తెలియగానే అంత గొప్ప నటీమణి పాత్రలో కీర్తి ఎలా కనిపిస్తుందో అని అనుకున్నారు. కానీ సినిమా రిలీజ్ అయ్యాక చూసి ఆడియన్స్ సైతం షాక్ అయ్యేలా తన అభినయంతో మెప్పించింది. కొన్ని సినిమాలు కొందరి కోసమే అనేలా క్రేజ్ తెచ్చుకుంటాయి. అలానే సావిత్రి బయోపిక్ కీర్తి సురేష్ ముందు మరో హీరోయిన్ ను అనుకున్నా ఆమె కాదని చెప్పడంతో కీర్తికి ఛాన్స్ వచ్చింది. ఇక వచ్చిన ఆ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని సత్తా చాటింది కీర్తి సురేష్. ఐతే ఈమధ్య కొంత గ్లామర్ రోల్స్ చేస్తున్న కీర్తి సురేష్ లోని ఆ సహజ నటిని మళ్లీ చూడగలమా అని కొందరు ఆడియన్స్ డౌట్ పడుతున్నారు. సౌత్ నుంచి ఈమధ్యనే బాలీవుడ్ వెళ్లిన కీర్తి సురేష్ అక్కడ గ్లామర్ డోస్ పెంచి బీ టౌన్ ఆడియన్స్ మెప్ప పొందాలని చూస్తుంది. ఐతే కీర్తి సురేష్ లోని ఈ మార్పు కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చట్లేదు. గ్లామర్ డాల్ గా మారిన కీర్తి మళ్లీ అభినయ ప్రాధాన్యత ఉన్న పాత్రలు వస్తే చేస్తుందా అన్న డౌట్ మొదలైంది. అయితే కీర్తి ప్లానింగే అది అన్నట్టుగా చెబుతున్నారు. ఓ పక్క గ్లామర్ రోల్స్ చేస్తూ సౌత్ లో వచ్చే ప్రతిభ చూపించే పాత్రలు చేస్తే మాత్రం సూపర్ అనిపించుకోవచ్చు. ఐతే ఒక్కసారి గ్లామర్ రోల్స్ చేస్తూ వచ్చాక కీర్తి మళ్లీ వీటి వైపు చూస్తుందా వీటిని ఓకే చేస్తుందా అంటే ఆమెలోని నటి తప్పకుండా ఈ రోల్స్ ని యాక్సెప్ట్ చేస్తుందని అంటున్నారు. ఎంత బాలీవుడ్ వెళ్లినా సరే కీర్తికి మంచి పాపులారిటీ తెచ్చిన పాత్రలని మర్చిపోయే ఛాన్స్ లేదు. ఆ రిఫరెన్స్ లను లేదా ఆ సినిమాలను మళ్లీ కీర్తి సురేష్ మరోసారి చూసుకుంది అంటే చాలు. మళ్లీ అమ్మడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలకు ఓకే చెప్పేస్తుంది. తెలుగులో అయితే లాస్ట్ ఇయర్ దసరా చేసిన కీర్తి సురేష్ మరో సినిమా ఓకే చేయలేదు. కోలీవుడ్ లో కూడా కీర్తి సురేష్ దూకుడు తగ్గిందనే చెప్పాలి. ఐతే ఈమధ్యే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అక్కడ వరుస ఛాన్సులు అందుకునేలా గ్లామర్ షో చేస్తుంది.

# 'విడాముయర్చి' నుంచి అర్జున్ ఫస్ట్ లుక్ రిలీజ్



యాక్షన్ కింగ్ అర్జున్... దక్షిణాది ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని విలక్షణ నటుడు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ప్రతినాయకుడిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ఈయన మెప్పించారు. మరోసారి తనదైన శైలిలో మరో విభిన్నమైన పాత్రతో 'విడాముయర్చి'లో ఆకట్టుకోబోతున్నారాయన. అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్ గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా 'విడాముయర్చి' నుంచి యాక్షన్ కింగ్ అర్జున్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే ఓ రోడ్డుపై స్టైలిష్ లుక్‌ను అర్జున్ నిలబడి ఉన్నారు. బ్యాగ్రౌండ్‌లో అజిత్ షాడోలో కనిపిస్తున్నారు. అసలు అర్జున్‌కి, అజిత్ పాత్రకు ఉన్న లింకేంటనే ఆసక్తిని పోస్టర్‌తో క్రియేట్ చేశారు మేకర్స్. 'ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్' (కష్టం ఎప్పటికీ వృథా కాదు) అనే అర్థం వచ్చేలా ఉన్న వ్యాకం మరింత క్యూరియాసిటీ ని కలిగిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..'విడాముయర్చి' సినిమాను నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

# అమెజాన్ ప్రైమ్ లో ఏ జర్నీ టు కాశీ




వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్నికొవ్, ప్రియా పాల్వాయి, కతాలీన్ గౌడ ముఖ్య తారాగణం తో మునికృష్ణ దర్శకత్వం లో కె.పి. లోకనాథ్, దొరడ్ల బాలాజీ మరియు శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ఏ జర్నీ టు కాశీ' అమెజాన్ ప్రైమ్ రెంటల్ లో జూలై 20 నుంచి ప్రసారం అవుతుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం చిత్రానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపింది. 2024, జనవరి 6న థియేటర్లలో విడుదల అయ్యి జాతీయ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవాలలో తొమ్మిది అవార్డులు పొంది మన్ననలు పొందింది. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ లో ప్రసారం అవుతూ ప్రేక్షకులు, వెబ్ విమర్శకుల నుంచి ప్రశంసలు పొందింది. ప్రముఖ రచయిత నాటక ప్రయోక్త సొదా అరుణ ఈ చిత్రాన్ని సమీక్షిస్తూ "అనుకోని పరిస్థితుల్లో ఇద్దరు అపరిచితులు కాశిలో కలుసుకొని ఒకరినొకరు గుర్తు పడతారు. వొకరు వేశ్య! ఇంకొకరు సన్యాసుల లో కలిసిన ఆమె తండ్రి! ఇది ఒక వేశ్య ఆధ్యాత్మిక ప్రయాణం!! ఇది ఒక తండ్రి స్పిరిచువల్ ప్రోస్టిట్యూషన్!! .ఒకప్పుడు భారతదేశాన్ని చెర పట్టిన పాపం నుంచి ఈ తరంలో ప్రాయశ్చితం చేసుకోడానికి ఈ వేశ్య ఆశీర్వాదం కోసం ప్రయత్నించే వొక బ్రిటిష్ జాతి లవరబోయ్!! అతడి దృష్టిలో ఆమె మదర్ ఇండియా! ఈ సినిమాలో పాత్రలు ఇవీ! " అని కథాంశాన్ని వివరించారు. ది లాస్ట్ బ్రాహ్మిన్ రచయిత రాణి శివశంకర శర్మ చిత్రాన్ని చూసి దర్శకుడు మునికృష్ణ సత్యాన్ని దర్శనం చేసే శక్తి గల దర్శకుడు. మనం కూడా జర్నీ చేద్దాం నిజం కాశీకి" అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.